

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

గురువారం 13 నవంబర్ 2025 పేజీలు 8




## ప్రసవాల నిర్వాహణలో నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రి

# నంబర్ వన్

### రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ః.** ప్రసవాల నిర్వహణలో నల్గొండ జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి రాష్ట్రంలోనే ముందుందని అని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి అన్నారు. బుధవారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో 30 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన ప్రత్యేక వైకల్య గుర్తింపు కార్డుల జారీ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఉస్మా నియా, గాంధీ తర్వాత ఎక్కువగా ప్రసవాలు నిర్వహించే అతిపెద్ద ఆస్పత్రిగా నల్గొండ జిజిహెచ్ పేరుపొందిందని, ప్రతినెల 700 నుండి 800 వరకు ప్రసవాలు చేయడం జరుగుతున్నదని ఆయన తెలిపారు. గతంలో ఉన్న సదరం శిబిరం కేంద్రంలో ఎలాంటి సౌకర్యాలు ఉండేవి కాదని, సౌకర్యాల లేమితో వైకల్యం కలిగిన వారు అనేక ఇబ్బందులను ఎదుర్కోవడాన్ని దృష్టిలో ఉంచుకొని 30 లక్షల˘ూపాయల వ్యయంతో నూతన భవనాన్ని నిర్మించి వికలాంగులకు కొత్త భవనంలో తాగునీరు, టాయిలెట్స్, ర్యాంపు,ఇతర అన్ని రకాల సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరిగిందని (మిగతా వార్త 2వ పేజీలో)

## జాతి సమైక్యత, దేశభక్తిని పెంపొందించిన వల్లభాయ్ పటేల్

### రాజ్యసభ సభ్యులు కె. దేవ్ సిన్హా జ్వాలా



**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ః** జాతీయ సమైక్యత, దేశభక్తి ని పెంపొందించడం, ప్రత్యేకించి జాతిని ఏకీకృతం చేయడంలో సర్దార్ వల్ల భాయ్ పటేల్ పాత్ర మరువలేనిదిఎంపీ, రాజ్యసభ సభ్యులు కేశ్రీ దేవ్ సిన్హా జ్వాల అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ని పురస్క రించుకొని ప్రజలలో (మిగతా వార్త 2వ పేజీలో)

## అన్నదాతలకు అండగా ఉంటా

### మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి



వార్త 7వ పేజీలో)

## మేఘాతో సీఎం, మంత్రులది

# ఫెవికాల్ బంధం

### కృష్ణానది నీళ్లు తేవడలో అలసత్వం ప్రదర్శిస్తే సీఎం ఇంటి ముందు ధర్నా చేస్తాం

### జాగృతి అధ్యక్షురాలు కవిత



**నల్గొండ ప్రతినిధి,మేజర్ న్యూస్ :** జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా బుధవారం నల్గొండ పట్టణ కేంద్రంలోని మనోరమ్మ హెూటల్ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ నల్గొండ జిల్లా అంటేనే ఎంతో చరిత్ర కలిగిన జిల్లా.రాజ్యాలు, ప్రజా ఉద్యమాలు,విప్లవాత్మక ఆలోచనలు కలిగిన ప్రాంతమన్నారు.ఉమ్మడి నల్గొండ జిల్లా అంటే ఒకప్పుడు బౌద్ధం, జైనంతో పాటు అద్భుతమైన ఆలోచన సరళి కలిగిన జిల్లాఅన్నారు.ఉమ్మడి రాష్ట్రంలో ఇక్కడి చరిత్రను గుంటూరుకు తీసుకెళ్లారని ఆరోపించారు. (మిగతా వార్త 2వ పేజీలో)

## ఉచిత చేపల పంపిణీని విజయవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ః** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని రిజర్వాయర్లకు, చెరువులకు మత్స్య శాఖ ద్వారా చేపట్టే ఉచిత చేపల పంపిణిని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పేర్కొన్నారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని కలెక్టర్ విసి ఛాంబర్లో వీడియో కాన్ఫి రెన్స్ ద్వారా పంచాయతీ, ఇరిగేషన్, అగ్రికల్చర్, మత్స్య శాఖ అధికారులు అలాగే సొసైటీ సభ్యులతో ఆయన సమావేశం నిర్వహించారు. 80-100 మి.మి. ల పొడవు ఉన్న పెద్ద చేప పిల్లలను పులిచింతల, యాతవాకిళ్ల రిజర్వాయర్లకు 37.99 లక్షల పెద్ద చేప పిల్లలు,186 శాశ్వత చెరువులకు 2.02 కోట్ల పెద్ద చేప పిల్లలు,35-40 మి.మి. ల పొడవు ఉన్న 97.67 లక్షల చిన్న చేప పిల్లల్లను 431 సీజనల్ కుంటల కు మొత్తం రు 4.40 కోట్ల రూపాయలతో కట్ల(బొచ్చ), రోహు(మోష్), మృగాల (గడ్డిచేప ) (మిగతా వార్త 2వ పేజీలో)


సూర్య విలేకరులు కావలెను

నల్లగొండజిల్లాలో డిండి, దేవరకొండ రూరల్, మల్లెపల్లి, మిర్యాలగూడ, వేములపల్లి, మాడుగులపల్లి సూర్యాపేట జిల్లాలో మోతే, అనంతగిరి, కోదాడ రూరల్ విలేకరులుగా పనిచేయుటకు ఆసక్తి ఉన్నవారు ఈ దిగువన ఉన్న ఫోన్ నంబర్కు సంప్రదించగలరు.

సంప్రదించవలసిన నెంబరు

దోసపాటి సత్యనారాయణ

ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో - 9440137060

సూర్య



# దేవదాయ శాఖకు ఆర్టిఐ చట్టం వర్తిస్తుంది

**యాదగిరి కొండ మేజర్ న్యూస్.**

దేవదాయ శాఖకు ఆర్.టి.ఐ చట్టం వర్తిస్తుంది అని ఆర్ టి ఐ కమిషనర్లు పివి. శ్రీనివాస్, బో రెడ్డి అయోధ్య రెడ్డిలు స్పష్టం చేశారు. బుధవారం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయాన్ని సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు చెల్లించుకున్నారు. అనంతరం వారికి వేద పండితులు వేద ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టో ంట్ కార్యాలయంలో ప్రజలు సమర్పించినసమాచార హక్కు చట్టం కింద ఉన్నటు వంటి అర్జీలకు ఇయరింగ్ కోసం రావడం జరిగిందని అన్నారు. ఇందు లో భాగంగాయాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామివారిని దర్శించుకుని స్వామి వారిని ప్రత్యేక పూజలు చేసి మొక్కలు చెల్లించుకున్నామని అన్నారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ దేవాదాయ శాఖ కూడా ఆర్టిఐ చట్టం పరిధిలోకి వస్తుందని అన్నారు. కొందరు దేవాదాయ శాఖ ఆర్టిఐ చట్టం పరిధిలోకి రాదని వాదిస్తూ ఉన్నప్పటికీ కేరళ హైకోర్టు సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం దేవాదాయ శాఖ కూడా ఆర్టిఐ చట్టం పరిధిలోకి వస్తుందని అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం కూడా ఆర్టిఐ చట్టం పరిధిలోకి వస్తుందని అన్నారు. ప్రభు త్వం ద్వారా ఖర్చు చేసే ప్రతి పైసాకు లెక్కలు ఉండాలని వాటిని తెలుసుకునే హక్కు ప్రజలకు ఉంటుందని అన్నారు. దాతలు సమర్పించిన విరాళాలు ప్రభు త్వంలో జమ అయిన తర్వాత వాటికి కచ్చితంగా లెక్కలు చూపించాల్సిందేనని అన్నారు. గతంలో అనేక రకాల కారణాలతో దేవాదాయ శాఖ సమాచార హక్కు



చట్టం కిందకు రాదు అని పలువురు వాదించినప్పటికీ కచ్చితంగా దేవాదాయ శాఖ కూడా సమాచార హక్కు చట్టం కిందికే వస్తుందని వీరు స్పష్టం చేశారు. దేవాదాయ శాఖలో ఆయా దేవాలయాలను జరుగుతున్న ఖర్చులు, వస్తున్న ఆదాయం వాటి వివరాలు ప్రజలు తెలుసుకునే హక్కు ఉందని స్పష్టం చేశారు. ప్రభుత్వం ద్వారా జరిగే అభివృద్ధి సంక్షేమం అంశాలపై పూర్తి వివరాలు సమాచార హక్కు చట్టం కింద తెలుసుకునే హక్కు ప్రజలకు ఉంటుందని వీరు స్పష్టం చేశారు. వీరి వెంట స్థానిక అధికారులు, ఆలయ అధికారులు ఉన్నారు.

## ప్రసవాల నిర్వాహణలో నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రి నంబర్ వన్

(మొదటి పేజీ తరువాయి)

చెప్పారు. వైకల్యం కలిగిన వారు ఇక ప్రతివారం ఎలాంటి ఇబ్బంది లేకుండా సర్టిఫికెట్లు పొందవచ్చని అన్నారు. ఇప్పటివరకు దృవపత్రాలు రాని వారికి ధ్రువపత్రాలు జారీ చేయడం జరుగుతుందని, సదరం ధ్రువ పత్రాల ఆధారంగా పెన్షన్ రాని వారికి పెన్షన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆస్పత్రిలో ఇటీవలే బేబీ వార్డ్స్, లాప్రోస్కోపిక్ మిషన్ వంటివి ఏర్పాటు చేయడం జరిగిందని, రెండు, మూడు లక్షల రూపాయల విలువ చేసే ఆపరేషన్లు సైతం ఉచితంగా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో చేస్తున్నామని,ఇవి సద్వినియోగం చేసుకోవాలని కోరారు మరిన్ని వసతులను అవసరమైతే ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా సహకారం అందిస్తామని చెప్పారు. ప్రసవాల కోసం ప్రజలు ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లకుండా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రికి రావాలని, ఇందుకు ఆశ, అంగన్వాడీ, ఆస్పత్రికి సిబ్బంది, అంబులెన్స్ వాహనాల డ్రైవర్లు, డాక్టర్లు కృషి చేయాలని మంత్రి అన్నారు. వైద్య సేవలలో నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని రాష్ట్రం లోనే నంబర్ వన్ గా నిలపాలన్నదే తమ లక్ష్యమని అన్నారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి, ఆర్ డి ఓ వై.అశోక్ రెడ్డి,జిల్లా ఆస్పత్రి సూపరింటిండెంట్ అరుణ కుమారి, ఆర్ఎంవో ,ఇతర అధికారులు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మేఘాతో సీఎం, మంత్రులది ఫెవికాల్ బంధం

(మొదటి పేజీ తరువాయి)

ఉద్యమం సమయంలో దీనిపై మేము పోరాటం చేశామని చెప్పారు.నాగార్జున కొండ వద్ద ఉన్న స్థూపాన్ని గుంటూరు కు తీసుకెళ్లారు.పానగళ్లు లో ఉన్న ఎన్నో విగ్రహాలను అక్కడకు తీసుకెళ్లారని పేర్కొన్నారు.తెలంగాణ వచ్చాక అవన్నీ రిటర్న్ రాలేదన్నారు.జాగృతి ఆధ్వర్యంలో తెలంగాణ చరిత్ర కాపాడుకునే ప్రయత్నం జరుగుతుంది.మేము ఇక్కడి చరిత్ర తెలుసుకునే క్రమంలో 60 వేల ఏళ్ల చరిత్ర ఈ ప్రాంతానికి ఉందని తెలిసిందని తెలిపారు.పచ్చల ఛాయ సోమే శ్వ రం ఆలయాలు ఇక్కడ ఉన్నాయి. .సాయుధ రైతాంగ పోరాటంలో ప్రతి ఇల్లు పాల్గొంది అన్నారు.ఆనాటి ఉద్యమ కారులు మల్లు స్వరాజ్యం ఇటీవలే మనం కోల్పోయామని చెప్పారు.ఇప్పటికీ కూడా జిల్లాలో అదే చైతన్యం ఉందన్నారు.తెలంగాణ ఉద్యమలో ప్రతి నియోజకవర్గంలో అన్ని ప్రాంతాలు తిరిగానని,హుజుర్ నగర్ లో సిమెంట్ ఫ్యాక్టరీలలో కొలువు కోసం కొట్లాట అనే కార్యక్రమాలు చేశామని గుర్తు చేశారు.ప్రతి మండల కేంద్రంలో బతుకమ్మ ఎత్తుకొని నేను తిరిగాను.అలాంటి ఈ జిల్లాకు ఇప్పుడు జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా వచ్చానన్నారు.నీళ్లు,నిధులు, నియామాకాల నినా దంతో తెలంగాణ తెచ్చుకున్నాం.గత పదేళ్లలో చాలా విజయాలు సాధించాం .ఇంకా సాధించాల్సింది చాలా ఉందని అన్నారు.తెలంగాణ వచ్చాక మన నీళ్లు మనకు వస్తాయని అందరం అనుకున్నాం.కానీ నల్గొండ జిల్లాకు కృష్ణా నీళ్లు పూర్తి స్థాయిలో వచ్చాయో లేదో అందరం ఆలోచించాలని,మాధవ రెడ్డి ప్రాజెక్ట్, కృష్ణా,మూసీ,దిండి, ఎస్ఎల్ బీసీ ప్రాజెక్ట్ లతో జిల్లాకు మూడున్నర లక్షలు నీళు రావాలన్నారు.అదే విధంగా ఎస్సారెస్సీ తో కొంత కాళేశ్వరం, దేవాదుల ద్వారా కొంత నీళ్లు రావాలని తెలియజేశారు.నాగార్జున సాగర్ డ్యామ్ కిలోమీటర్ దూ రంలో ఇక్కడే కనబడుతుంది,చుట్టు ఉన్న ఐదు మండలాలకు నీళ్లు రావడం లేదని పేర్కొన్నారు.నెల్లికల్లు ప్రాజెక్ట్ పూర్తైతే 5 మండలాలకు నీళ్లు అందుతాయి, ఇప్పటి వరకు ఎవరు పూర్తి చేయలేదని విమర్శించారు.బీఆర్ఎస్ ను ఇదే అంశంలో విమర్శించి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. కాంగ్రెస్ అధికా రంలోకి వచ్చి రెండేళ్లైనా ఎందుకు పనులు చేయటం లేదని దుయ్యబట్టారు. బీఆర్ఎస్,కాంగ్రెస్ ఉన్నా సరే సమస్యలు మాత్రం అలాగే ఉన్నా యన్నారు.ప్రభుత్వాన్ని ప్రశ్నించే వాళ్లు ఉండాలని,వారిపై ఒత్తిడి పెట్టినప్పుడే పనులు అవుతాయని తెలిపారు.సుంకిశాలను హైదరాబాద్ నీటి అవసరాలకు సెకండ్ అల్టర్ నేట్ అని గతంలో కేటీఆర్ ప్రారంభించారు,ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత రిటైనింగ్ వాల్ కొట్టుకుపోయిన పరిస్థితి ఏర్పడిందన్నారు.కనీసం ఆ విషయాన్నిబయటకు కూడా చెప్పలేదని,ఎంప్లాయిస్ తీసిన వీడియో ద్వారా ఆ విషయం బయటకు తెలిసింద చెప్పారు. విచారణ కమిటీ కాంట్రాక్ట్ సంస్థను బ్లాక్ లిస్ట్ లో పెట్టాలని సూచించిందన,కాంట్రాక్టర్ ను ఏమీ చేయలేదని, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి,వెంకట్ రెడ్డిలు ఒక్క మాట అనలేదని, మేఘాతో సీఎం ఫెవికల్ బంధం తెలిసిందన్నారు.కిష్టరాయినిపల్లె, నెల్లికల్ ప్రాంతాల్లో భూసేకరణ చేసిన 17 ఏళ్లు అవుతోందని గుర్తు చేశారు.భూమి ఇచ్చిన వారి పరిస్థితి దయనీయంగా ఉందని, వారి కుటుంబంలో వారికి ఉద్యోగం ఇస్తామని ఇవ్వలేదన్నారు.నిర్వాసితులకు భూమి లేదు,ఉద్యోగం లేని పరిస్థితి ఏర్పడిం దన్నారు. బంగారు తెలంగాణ అంటే మారాల్సింది పేదల జీవన పరిస్థి తులు,కృష్ణా నది నీళ్లు తేవటంలో సీఎం అలసత్వం వహిస్తే...నిర్వాసితులతో కలిసి ఆయన ఇంటి ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు.నిర్వాసితుల బాధ వర్ణనాతీతంగా ఉందని, ఏడ్చేందుకు కన్నీళ్లు కూడా లేనంత దయనీయంగా వాళ్ల పరిస్థితి ఉందని ఆవేదన చెందా రు.దేవరకొండలో వెల్ఫేర్ స్కూల్ కు వెళ్లాం,బీఆర్ఎస్ హయాంలోనే ఆ స్కూల్ కు 5 ఎకరాలు కేటాయిస్తే రెండు ఎకరాలు కబ్జా అయ్యిందని తెలియజేశారు.పడుకునే చోటనే పిల్లలు చదువుకకొనే పరిస్థితి ఏర్పడిందన్నారు.

## జాతి సమైక్యత, దేశభక్తిని పెంపొందించిన వల్లభాయ్ పటేల్

(మొదటి పేజీ తరువాయి)

జాతీయ సమైక్యతను, దేశభక్తిని పెంపొందించేందుకుగాను కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో మై భారత్ మరియు ఎన్ఎస్ఎస్ సహకారంతో బుధవారం నల్గొండ జిల్లా కేంద్రం లోని ఎన్. జి .కళాశాల మైదానంలోఏర్పాటు చేసిన "సర్దార్ ఏ150 యూనిట్ మార్చ్" ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన పటేల్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తితో జాతి నిర్మాణంలో యువతను ప్రోత్సహించడం, యు వత ఆలోచనల ను ఆచరణలో పెట్టి దేశ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా యూనిట్ మార్చ్ కు హాజరైన అధికారులు, విద్యార్థులు ,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రమాణం చేశారు. ఈ యూనిట్ మార్చ్ నాగార్జున డిగ్రీ కళాశాల నుండి బయలుదేరి గడియారం సెంటర్, ప్రతీక్ మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కాలేజ్ వరకు కొనసాగింది. ఈకార్యక్రమంలో స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారా యణ అమిత్. ఆర్డీవో వై. అశోక్ రెడ్డి , డి.ఎస్.పి శివరాం రెడ్డి, జిల్లా క్రీడల యువ జన శాఖ అధికారి అక్బర్ అలీ, మై భారత్ స్టేట్ సభ్యులు అనుస్మాన్, ప్రసాద్ దాస్ , యూత్ కో-ఆర్డినేటర్ రాజేష్,సాయి కృష్ణ,పాల్గొన్నారు .

## పదిలో 100% ఉత్తీర్ణత సాధించాలి..



**సూర్యాపేట రూరల్, మేజర్ న్యూస్:** 2025 - 26 విద్యా సంవత్సరంలో పదో తరగతిలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించాలని రాష్ట్ర విద్యాశాఖ (మోడల్ స్కూల్ ) అదనపు సంచాలకులు శ్రీనివాసచారి అన్నారు బుధవారం సూర్యాపేట మండల పరిధిలోని ఇమాంపేట మోడల్ స్కూల్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు, ఈ సందర్భంగా పాఠశాల తరగతి గదులు ప్రయో గశాలలో పరిశీలించారు విద్యార్థులతో ముచ్చటించి పాఠశాలలో విద్యాబోధన మధ్యాహ్న భోజనం మౌలిక వసతులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించాలని కార్పొరేట్ స్థాయిలో విద్యాబోధన ఉండాలని తెలిపారు. విద్యార్థులు ప్రభుత్వ అందిస్తున్న అవకాశాలను సద్విని యోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు అనంతరం ఉపాధ్యా యులతో సమావేశమై పాఠశాల విద్యా ప్రగతి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల అమలు తీరును అడిగి తెలుసుకున్నారు పాఠశాల నిర్వహణ విద్యా బోధన విద్యార్థుల క్రమశిక్షణ పట్ల సంతోషం వ్యక్తం చేశారు ఈ కార్యక్ర మంలో ఏఏఎంఓ రవికుమార్ ప్రిన్సిపాల్ సైదులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉచిత చేపల పంపిణీని విజయవంతం చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

జాతులకు చెందిన 3.3816 కోట్ల చెప పిల్లలను ఉచితంగా పంపిణి చేయటం జరుగుతుందని స్పష్టం చేశారు.సూర్యాపేట జిల్లాలో దాదాపుగా చెరువులు, రిజర్వాయర్లు నిండి ఉన్నాయని తెలిపారు. చేప పిల్లలు వేసేటప్పుడు చెరువులు మూడో వంతు నీరుతో నిండి ఉండాలని తక్కువగా ఉంటే చేప పిల్లలు విడుదల చేయరాదని, నీరు కాలుష్యం కాకుండా చూడాలని ఎక్కడ అయితే చేప పిల్లలు పంపిణీ చేస్తారో ఒకరోజు ముందుగానే ఆయా చెరువు సొసైటీ కమిటీకి సమాచారం ఇవ్వాలని తర్వాత రోజు ఉదయమే చేప పిల్లలను పంపిణీ చేసేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. రిజర్వాయర్లు పరిధిలో జిల్లా మత్స్యశాఖ అధికారి, జిల్లా ఇరిగేషన్ అధికారి, జిల్లా పంచాయతీ అధికారి, మత్స్యశాఖ పారిశ్రామిక సొసైటీ అధ్యక్షుడు,10 మంది లైసెన్స్ ఉన్న సభ్యులు లతో కమిటీ ఏర్పాటు చేయాలని, శాశ్వత చెరువులు సొసైటీ పరిధిలో జిల్లా మత్స్యశాఖ అధికారి లేదా అతని తరపున ప్రతినిధి,ఎంపీడీవో, మండల వ్యవ సాయ అధికారి, జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు, అట్టి చెరువు సొసైటీ ప్రెసిడెంట్,పదిమంది సభ్యులతో కమిటీ ఏర్పాటు అవుతుం దన్నారు. సీజనల్ కుంటలలో జిల్లా మత్స్య శాఖ అధికారి తరపున ఒక ప్రతి నిధి, పంచాయతీ కార్యదర్శి, ఏఈఓ, అట్టి చెరువు సొసైటీ ప్రెసిడెంట్, సొసై టీలోని 10 మంది సభ్యులతో కమిటీ ఏర్పడుతుందని తెలిపారు. ఆయా కమిటీ ల ఆధ్వర్యంలోనే చేప పిల్లలను రిజర్వాయర్లు ,చెరువులు కుంటలలో పంపిణి చేయాలని ఆయా కమిటీ ఆధ్వర్యంలోనే ఎన్ని పిల్లలు వేస్తున్నారో లెక్కించి వాటి పరిమాణం బరువులు కొలవాలని అక్కడే అందరి సభ్యులతో సంతకం తీసు కోవాలని అట్టి వివరాలను టీ మత్స్య యాప్ లో అప్లోడ్ చేయాలని చెరువులో చేప పిల్లలను విడుదల చేసేటప్పుడు స్థానిక ప్రజాప్రతినిధుల్ని తప్పనిసరిగా ఆహ్వానించాలని తెలిపారు. కలెక్టరేట్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎవరికైనా ఏదైనా సమస్య ఉంటే జిల్లా అధికారుల దృష్టికి తీసుకొని వస్తే వెంటనే పరిష్కరించడం జరుగుతుందని సొసైటీ సభ్యులు బాధ్యతగా వ్యవహరిస్తూ అధికారులను సమన్వయం చేసుకుంటూ ప్రతి ఒక్కరు చొరవ తీసుకుని చేప పిల్లలు మంచిగా ఎదిగేలా సహకరించి మత్స్య కారుల జీవనాధారం మెరుగుపడేలా చూడాలని, మంచిగా చేపలను పెంచటం ద్వారా ప్రజలకు పోషకాహారం అందించాలని సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా అదనపు కలెక్టర్ కె సీతారామారావు, జిల్లా మత్స్యశాఖ అధికారి బి నాగులు నాయక్,సిబ్బంది తదితరులు హాజరయ్యారు.

## కనగల్ వాగు నీటిలో పడి రైతు మృతి..

కనగల్, మేజర్ న్యూస్. కనగల్ వాగు నీటిలో మునిగి ఒక రైతు దుర్మరణం చెందాడు. ఇందుకు సంబంధించి ఎస్ఐ రాజీవ్ రెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన చిట్టి మండల పెద్దలు (55) ఆదివారం సాయం త్రం పొలం వద్దకు వెళుతున్న క్రమంలో వాగును దాటుతూ నీటిలో మునిగి మృతి చెందాడు. కాగా కుటుంబ సభ్యులు అతని ఆచూకీ కోసం నాలుగు రోజు లుగా గాలిస్తున్నారు.బుధవారం పశువు కాపరులకు నీటిలో తేలిన మృతదేహం కనిపించగా పోలీసులకు సమాచారం అందజేశారు. దీంతో పోలీసులు అక్కడికి చేరుకొని మృతదేహమును నేటి లోంచి బయటికి . కనిపించకుండా పోయిన రైతు పెద్దలు గా మృతదేహంగా గుర్తించారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. భార్య యాదమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మృతి చెందిన పెద్దలకు భార్య, ఇద్దరు కుమార్తెలు కలరు.

# ఘనంగా ప్రారంభమైన పుష్కర వార్షికోత్సవాలు

**యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్:**
యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట లోని శ్రీమణిద్వీపేశ్వరీ విశ్వజననీ పరాశక్తి పీఠం,శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయం లోటస్ టెంపుల్ లో బుధవారం అంగరంగవైభవంగా పుష్కర వార్షికోత్సవాలు ప్రారంభమ య్యాయి.. 14 వ తేదీ వరకు పుష్కర వార్షికోత్సవాలు జరగనున్నాయి.మొదటి రోజు ఉదయం 8 గంటలకు ఋత్విగ్వరణము,అంకురారోపణ,అఖండ దీపస్థాపన,ధ్వజారోహణ,సకల దేవతా ఆవాహన,కలశస్థాపన,నవచండీ పారాయణములు, మూల మంత్ర జపములు,మధ్యాహ్నం 12 గంటలకు యాగశాల ప్రవేశం,కుండ సంస్కారము,అగ్ని ప్రతిష్ఠ,స్థాపిత దేవతాహోవనము పూజలతో పుష్కర వార్షికోత్సవాలు ప్రారంభించారు.సాయంత్రం 6 గంటలకు ప్రదోషపూజ, అవధారయలు,తీర్థ ప్రసాద వితరణ చేశారు.వేద మంత్రాలు,మంగళ వాయిద్యాల నడుమ కన్నుల పండుగగా ఆలయంలో పూజలు నిర్వహించారు..భక్తి గీతాలపనాలు,భజనలు చేశారులోటస్ టెంపుల్లో జరిగే పుష్కర వార్షికోత్స వాలకు భక్తులు, స్థానికులు పెద్ద ఎత్తున్న తరలిరావాలని ఆలయ నిర్వాహకులు కోరారు. పూజల్లో లోటస్ టెంపుల్ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి,ఆర్యవైశ్య



నిత్యాన్న సత్ర సంఘం అధ్యక్షులు బెజుగం వెంకటనర్సయ్య,ఉపాధ్యక్షులు బెజుగం శివకుమార్,ప్రధాన కార్యదర్శి ఉప్పల రమేష్,బచ్చు చండీశ్వర్,కార్యదర్శి ఇమ్మిడి శ్రీనివాస్,తిప్పిరిశెట్టి కృష్ణమూర్తి,రావూరి వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొని పుష్కర వార్షికోత్సవాలు ప్రారంభించారు.`భక్తులు తరలివచ్చారు.

## పదవ తరగతి నామ పట్టికల పరిశీలన



**నూతనకల్, మేజర్ న్యూస్:**2025 - 26 విద్యా సంవత్సరం 10వ తరగతి వార్షిక పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల నామ పట్టికలను బుధవారం ఎమ్మార్సీ కార్యాలయంలో పరిశీలన బృందం ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల విద్యార్థుల వివరాలను పరిశీలించారు. వార్షిక పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల ప్రవేశ పుస్తకములోని పేర్లు, ఆధార్ ఆధారంగా యుడైస్ లో నమోదు చేసిన వివరాలతో పాటు అంతర్జాలములో నమోదు చేసిన వివరాలను పరిశీలించి సవరణలు చేసినట్లు మండల విద్యాధి కారి రాములు నాయక్ తెలిపారు. పరిశీలన బృందం సభ్యులు గోపగాని సోమ న్న, గుండ గాని శ్రీనివాస్, యోగానంద్,బిక్షపతి, జానకి రాములు,వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## వైన్స్ లను ఊరుబయటకి తరలించాలి



**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్ :**భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రం లోని వైన్స్ లను ఊరుబయటకి తరలిం చాలని బుధవారం అన్ని కుల సంఘాల నాయకులు భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డికి, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. మద్యం దుకాణాల నుండి పట్టణ ప్రజలకు అనేక రకాలుగా అసౌకర్యం కలుగుతుందని,మూడు మద్యం దుకాణాలు బస్ స్టాప్ ,చౌరస్తాలో ఉన్నవి కావున ట్రాఫిక్ జామ్ వలన మహిళలకు, విద్యార్థులకు, వ్యాపారస్థులకు, వాహనదారులకు చాలా ఇబ్బంది కలుగుతుందన్నారు. ప్రతి రోజు పోచంపల్లి పట్టణానికి దేశ విదేశాల నుండి పర్యాటకులు వస్తుంటారు. వారికి అసౌకర్యం కలుగుతుంది. ప్రస్తుతం ఉన్న మద్యం దుకాణాలను పట్టణానికి కొద్ది దూరంలో ఉండే విధంగా ఏర్పాటు చేయవల్సిందిగా వారు కోరారు.కాగా ఎంపీ, ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి ఎక్సైజ్ ఎస్పీ తో ఫోన్ లో మాట్లాడారు. సమస్య పరిష్కారానికి కృషి చేస్తా అని అన్నారు. ఈ కార్యక్రమం లో సీత శ్రీరాములు, సార బాలయ్య గౌడ్, శెట్టి శ్రీనివాస్ ముది రాజ్, గునిగంటి మల్లేష్ గౌడ్,భారత లవకుమార్,కోట రాంచంద్రారెడ్డి, గునిగంటి వెంకటేష్,గుత్తి బాలశంకర్, గ్యార సందీప్, జినుకల జయస్సుర్య, పాల్గొన్నారు.

## గాలికుంటు వ్యాధి టీకాలు 14వరకు పూర్తిచేయాలి



**తుంగతుర్తి మేయర్ న్యూస్:**ప్రాంతీయ పశువైద్యశాల తుంగతుర్తి నందు జిల్లా పశువైద్య , పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ డి శ్రీనివాస్ రావు తుంగతుర్తి నియోజకవర్గస్థాయి సమీక్షా సమావేశం బుధవారం నిర్వహించినారు , . ఇప్పటి వరకూ నియోజకవర్గం వారిగా సూర్యాపేట జిల్లా కింద 34300 కు గాను 24250 పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు వేయడం జరిగింది మొత్తం 14 బృందాలు ఈ టీకాలను వేయడం జరుగుతుందని,మిగతా పశువులకు ఈ నెల 14వరకు పూర్తి చేయాలని సూచించడం జరిగింది.అలాగే ప్రతీ పశు వైద్యశాల తమకు కేటాయించిన లక్ష్యాలను 100శాతం పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో సహాయ సంచాలకుడు డాక్టర్ బి వెంకన్నగారు, డాక్టర్ బి రవిప్రసాద్, నియోజక వర్గం డాక్టర్లు డా నరేష్, డా రవి, డా రవికుమార్, డా అర్జున్ , డా నవీన్,మరియు సిబ్బంది నాగరాజు జె వి ఓ,మురళి , ఎల్ ఎస్ ఏ స్వప్న, రాజశేఖర్, పద్మ, వి ఏ లు రవి, బుచ్చి బాబు, గణేష్ లు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు మర్యాల విద్యార్థులు



**బొమ్మలరామారం మేజర్ న్యూస్ :**సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వెంకటేశ్వర డిగ్రీ కళాశాల మైదానం లో మంగళవారం నిర్వహించిన ఉమ్మడి నల్లగొండ (మూడు జిల్లా ల నల్లగొండ, సూర్యాపేట మరియు యాదాద్రి భువనగిరి ) స్థాయి పాఠశాలల ఎజీఎఫ్ అథ్లెటిక్స్ పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మర్యాల విద్యార్థులు 17 సంవత్సరాల లోపు బాలికల 3000మీ. నిహారిక ప్రథమ స్థానం, 400 మీ. అక్షయ ప్రథమ స్థానం సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారని, ఈనెల 14 నుండి 16 వరకు జింఖానా మైదానం, సికింద్రాబాద్ లో నిర్వహించే 69 వ రాష్ట్ర స్థాయి అండర్ 17 అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొంటారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పగిడిపల్లి నిర్మలాజ్యోతి తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థిని బొమ్మలరామారం మండల విద్యాధికారి రోజారాణి, పాఠ శాల ఎపిపిసి సభ్యులు, మర్యాల గ్రామ పుర ప్రముఖులు పాఠశాల ఉపాధ్యా యులు స్వరూప రాణి, సిద్దులు, రాజు, ముఖిద్, రవీశ్వర్, సుజాత, శోభ, శ్రీధర్, నాగజ్యోతి, శ్రీదేవి, గోపాల్, సుష్మ, మంజుల, భవాని అభిందించారు.

## రైతులను కలిసిన శాస్త్రవేత్త డాక్టర్ అంజయ్య



**నేరడుగొమ్ము,మేజర్ న్యూస్:**నేరడుగొమ్ము మండలంలోని కేతేపల్లి గ్రామంలో బుధవారం నాడు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం నుండి ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ అంజయ్య క్యా సేవ్ ప్రోగ్రాంలో భాగంగా వరి విత్తనాలు తీసుకున్న రైతుల పొలాల క్షేత్ర సందర్శన చేశారుకెఎన్ ఎం1638వరి వంగడం, గతంలో వేసిన విత్తనాల కంటే మెరుగైన దిగుబడిని ఇచ్చిందని ఆనందం వ్యక్తం చేశారు. విత్తనాలను పక్క రైతులకు అందించి విత్తనోత్పత్తికి పాల్పడాలని రైతులకు సూచించారు.ఈ యొక్క కార్యక్రమంలో రైతులు కొత్తపల్లి రాములు,గుర్రం శ్రీను,కేతావత్ నారాయణ,యాద అంజయ్య, వ్యవసాయ శాఖ అధికారులు కే.వెంకటేష్,కే.రాజు పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్ దుకాణాలన తనిఖీ



**తుంగతుర్తి మేజర్ న్యూస్:** వచ్చే రబీ సీజన్ కు యూరియా కొరత లేదని 100 నుండి 120 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు ఉన్నాయని యూరియా కొరకు రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని వ్యవసాయ సహాయ సంచాలకులు రమేష్ బాబు తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా దుకాణాల్లో స్టాక్‌ను పరిశీలించారు. రికార్డులను తనిఖీ చేశారు. దుకాణాల లైసెన్సును పరిశీలించారు. ఎరువుల వివరాలను ప్రత్యేక యాప్‌లో నమోదు చేశారు.ఎరువులను పీఓఎస్ మిషన్ ద్వారానే విక్రయించాలని, రైతుల వివరాలు పూర్తిగా నమోదు చేయాలన్నారు.రైతులు ఆధార్ కార్డు తీసుకున్న తర్వాతే ఎరువులు విక్రయించాలని, ప్రతి రైతుకు తప్పనిసరిగా రసీదు ఇవ్వాలని ఆయన దుకాణ యజమానులకు స్పష్టం చేశారు. ఫెర్టిలైజర్ నిర్వాహకులు తప్పనిసరిగా రికార్డులు రాయాలని, రాయని వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## దాతల సహకారం అభినందనీయం..

**నూతనకల్,మేజర్ న్యూస్:**



మండల పరిధిలోని అలుగునూరు ప్రాథమిక పాఠశాలలో దాత పట్టేటి వెంకటయ్య కుమారుడు పట్టేటి రవి కిరణ్ (సబ్ ఇన్స్పెక్టర్) సహకారంతో బుధవారం ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేసినట్లు పెదనెమిల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శివయ్య తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాతల సహకారం అభినందనీయమని, దాతలు ముందుకు వచ్చి అన్ని విధాలుగా పాఠశాల అభివృద్ధికి తోడ్పాటు అందించడంతో పాఠశాల అన్ని విధాలుగా అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో దాత పట్టేటి వెంకటయ్య,పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉప్పు నాగయ్య, పంచాయితీ సెక్రెటరీ రమేష్, పాఠశాల సిబ్బంది నాగేశ్వరరావు, శ్రీనివాస్,రేణుక, సి ఆర్ పిరవీందర్,ముత్తయ్య,లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# 150 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండించిన తెలంగాణ

## మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి



**పాలకీడు, మేజర్ న్యూస్:** పాలకీడు మండల కేంద్రంలో రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి. పాలకీడు మండలంలో ముసి ఒడ్డు సింగారంలో 01.08 కోట్లతో ముసి ఒడ్డు సింగారం నుండి రోల్లవారి గూడెం బిటి రోడ్డు శంకుస్థాపన, ఎల్లాపురం లో 33/22 కెవిఎ సబ్స్టేషన్ శంకుస్థాపన, బెట్ట తండా నుండి శూన్య పహాడ్ బీటీ రోడ్డు శంకుస్థాపన లో పాల్గొన్నారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ అన్నదాతలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని రాష్ట్ర మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. స్వతంత్ర భారతదేశ చరిత్రలోనే ఒక్క సీజన్లో 150 లక్షల మెట్రిక్ టన్నుల పంట పండించిన రాష్ట్రం తెలంగాణ అని, ప్రభుత్వమే 80 లక్షలు మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 25 వేల కోట్ల రూపాయలతో సేకరించటం చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. ఎఫ్‌సిఐ నిబంధనల మేరకు తేమ శాతం 17 రాగానే ధాన్యం కొనుగోలు చేసి 48 నుంచి 72 గంటల్లో రైతుల అకౌంట్లో మద్దతు ధరతో కలిపి బోనస్ డబ్బులు చెల్లించడం జరుగుతున్నదని మంత్రి తెలిపారు.ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా తేమ కొలిచే మిషన్లు,ప్యాడి డ్రైయర్సు, ప్యాడి క్లీనర్స్,టార్పాలిన్లు లాంటి అన్ని మౌలిక వసతులు కల్పించటం జరిగిందని ,రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో దాన్యం విక్రయించి మద్దతు ధరతో పాటు,500 రూపాయల బోనస్ పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాలకీడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎన్వి సుబ్బారావు, మాజీ ఎంపీపీ గోపాల్ నాయక్, మాజీ జడ్పిటిసి మాలోత్ మోతిలాల్ బుజ్జి నాయక్, మాజీ సర్పంచులు ఎంపీటీసీలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పదిలో 100% ఉత్తీర్ణత సాధించాలి



**సూర్యాపేట రూరల్, మేజర్ న్యూస్:** 2025 - 26 విద్యా సంవత్సరంలో పదో తరగతిలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించాలని రాష్ట్ర విద్యాశాఖ (మోడల్ స్కూల్ ) అదనపు సంచాలకులు శ్రీనివాసచారి అన్నారు బుధవారం సూర్యాపేట మండల పరిధిలోని ఇమాంపేట మోడల్ స్కూల్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు, ఈ సందర్భంగా పాఠశాల తరగతి గదులు ప్రయోగశాలలో పరిశీలించారు. విద్యార్థులతో ముచ్చటించి పాఠశాలలో విద్యాబోధన మధ్యాహ్న భోజనం మౌలిక వసతులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించాలని కార్పొరేట్ స్థాయిలో విద్యాబోధన ఉండాలని తెలిపారు. ఉపాధ్యాయులతో సమావేశమై పాఠశాల విద్యా ప్రగతి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల అమలు తీరును అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో ఏఏ ఎంఓ రవికుమార్ ప్రిన్సిపాల్ సైదులుపాల్గొన్నారు.

## చంద్ర పుల్లారెడ్డి 41వ వర్ధంతి సభను జయప్రదం చేయాలి



**నూతనకల్, మేజర్ న్యూస్:** సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 19న హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో భారత విప్లవోద్యమ నిర్మాత, ప్రతిఘటన పోరాట యోధుడు కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 41 వ వర్ధంతి సభ సందర్భంగా సిపి రెడ్డి రాసిన ఏరిన రచనలు అనే పుస్తకాలను ఆవిష్కరణ నిర్వహిస్తున్నారు.ఈ పుస్తకావిష్కరణ సభను జయప్రదం చేయాలని మండల కేంద్రంలో బుధవారం సభ పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య, ఎ ఐ కె ఎం ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పెద్దింటి రంగారెడ్డి పాల్గొని మాట్లాడుతూ చంద్ర పుల్లారెడ్డి వివిధ దేశాల పోరాట చరిత్రలను అధ్యయనం చేసి,రచనలు చేసి ప్రతిఘటన పోరాట రూపశిల్పిగా,మార్క్సిస్టు లెనినిస్టు సిద్ధాంతకర్తగా పేరు ప్రఖ్యాతలు పొందాడన్నారు.దేశంలో ఎం ఎల్ పార్టీలను ఐక్యం చేయడానికి ఎనలేని కృషి చేస్తూ అమరత్వం చెందాడని, ఆయన ఆశయాల సాధన కోసం పోరాడాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా కమిటీ సభ్యులు సామ నర్సిరెడ్డి,పి ఓ డబ్ల్యు జిల్లా కమిటీ సభ్యురాలు పులుసు సుజాత, చిల్పకుంట్ల పార్టీ గ్రామ కార్యదర్శి దగ్గుల మల్లయ్య, గడ్డం శ్రీను,బోలగాని రమేష్,గంట కార్తీక్,పిడమర్తి అంజయ్య, చీమల సోమయ్య,సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణానికి ప్రజల సహకారం అవసరం



**సూర్యాపేట టౌన్, మేజర్ న్యూస్:** పట్టణంలో జరుగుతున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణానికి ప్రజల సహకారం అవసరమని మున్సిపల్ కమిషనర్ సిహెచ్. హన్మంత్ రెడ్డి అన్నారు. పట్టణంలోని 28వ వార్డు జె.జె.నగర్ ప్రాంతంలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను ఆయన బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పట్టణంలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ పనులు వేగంగా సాగుతున్నాయని పేర్కొన్నారు. ఈ క్రమంలో ప్రజలకు తాత్కాలిక ఇబ్బందులు ఉంటాయని ఇందుకుగాను ప్రజలు సహకరించాలని కోరారు. పట్టణ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. అనుమతి లేకుండా ఎవరూ ఇళ్ల నిర్మాణాలు చేపట్టరాదని హెచ్చరిస్తూ, డీవియేషన్ లేకుండానిర్మాణాలు జరపాలని సూచించారు. రోడ్లపై ర్యాంపులు నిర్మించడం చట్టవిరుద్ధమని, ఈ విషయంలో అధికారులు కఠిన చర్యలు తీసుకుంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అంజద్ అలీ, సానిటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ శివప్రసాద్, వార్డ్ ఆఫీసర్ నస్రత్ ఫాతిమా, హెల్త్ అసిస్టెంట్ పోతుగంటి వేణు తదితరులు పాల్గొన్నారు.

## లైసెన్సులు లేకుండా బైకులు నడిపితే కఠిన చర్యలు తప్పవు ఎస్సై ముత్తయ్య



**నాగార్జునసాగర్ ,మేజర్ న్యూస్:** నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీ పరిధిలో మైనర్, రాష్ డ్రైవింగ్ లపై పోలీసులు దృష్టి సారించారు. గత కొన్ని రోజులుగా మైనర్ రాష్ డ్రైవింగ్ లపై వార్తాపత్రికలలో వస్తున్న కథనాలకు స్పందించిన నాగార్జునసాగర్ టౌన్ ఎస్సై ముత్తయ్య బుధవారం తన సిబ్బందితో కలిసి గవర్నమెంట్ జూనియర్ కళాశాల, బస్టాండ్ తదితర ప్రాంతాల వద్ద లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుతున్న విద్యార్థులకు అవగాహన కల్పించారు, మైనర్లు వాహనాలు నడిపితే వాహన యజమానులకు, తల్లిదండ్రుల పై కేసులు బుక్ చేస్తామని తెలిపారు. లైసెన్స్ లేకుండా వాహనాలు నడపవద్దని త్రిబుల్ రైడింగ్ చట్టరీత్యా నేరమని, ఎవరైనా మైనర్, రాష్, త్రిబుల్ రైడింగ్ చేస్తూ వాహనాలు నడిపితే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు.

## ఎల్లమ్మకు ఎమ్మెల్సీ కవిత ప్రత్యేక పూజలు



**కనగల్, మేజర్ న్యూస్:** మండలంలోని ధర్వేశిపురం స్టేజి వద్ద గల శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయానికి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆలయాన్ని బుధవారం సందర్శించారు. అమ్మవారికి నిర్వహించిన ప్రత్యేక పూజలు ఆమె పాల్గొన్నారు కాగా అర్చకులు,దామోదర్, ఆధ్వర్యంలో ఆలయ సిబ్బంది సాధనంగా ఆమెను ఆహ్వానించారు. అనంతరం తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం ఆలయం ఎదుట మహిళలు నిర్వహించిన చప్పట్ల కార్యక్రమంలో పాల్గొని ఆడి పాడారు. ఆమె వెంట మాజీ చైర్మన్లు నల్ల బోతు యాదగిరి,జిన్ కుంట్ల అంజయ్య, శ్రీశైలం, నల్లబోతు అఖిల్, సాయి, తదితరులు ఉన్నారు.

## వ్యవసాయేతర ఉత్పత్తులకు ప్రోత్సాహం




**నూతనకల్, మేజర్ న్యూస్:** మహిళా సంఘాల సభ్యులు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు వ్యవసాయేతర ఉత్పత్తులను ప్రోత్సహిస్తున్నట్లు సెర్ప్ డైరెక్టర్ నాన్ ఫామ్ జాన్సన్ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంటర్ ప్రైసెస్ కు సంబంధించిన మిల్క్ ప్రొడక్ట్స్,యూనిట్,టీ పొడి,కిరాణా షాపులను పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రోత్సాహకాలను మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిఆర్ డి ఓ అప్పారావు, అదనపు డి ఆర్ డి ఓ సురేష్, డి పి యం లు లక్ష్మీ నారాయణ, అరుణ్ కుమార్, ఏ పి యం వెంకట్ రెడ్డి, నగేష్ ,సీసీ సునీత,వి ఓ ఏ లు భాగ్యలక్ష్మి,సత్తయ్య, అనిల్,పరుశురాం,మండల సమాఖ్య సిబ్బంది గీత,ఉదయ్, కిరణ్ పాల్గొన్నారు.

## ఎస్ఆర్ఎస్ పి రెండవ దశ కాలువకు దామోదర్ రెడ్డి పేరు పెట్టడం హర్షనీయం



**నూతనకల్, మేజర్ న్యూస్:** శ్రీరామ్ సాగర్ రెండవ దశ కాకతీయ ప్రధాన కాలువకు రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఎస్ ఆర్ ఎస్ పి స్టేజి 2 కెనాల్ గా నామకరణం చేయడం సంతోషదాయకమైన విషయమని తుంగతుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు కొరివి గంగయ్య యాదవ్ అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తుంగతుర్తి సూర్యాపేట నియోజకవర్గాలకు త్రాగు,సాగు నీరు అందించిన ఘనత దివంగత నేత దామోదర్ రెడ్డి కే దక్కుతుందని,దామోదర్ రెడ్డి జీవితం మొత్తం ప్రజాసేవకే అంకితం చేసిన గొప్ప నాయకుడని ఎస్సార్ ఎస్పీ స్టేజ్ 2 నామకరణానికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులకు, ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

# రాణాల్లో రైటర్ల ఇష్టారాజ్యం

- ఎస్‌హెచ్ఓలకు అంతా తామై వ్యవహరిస్తున్న వైనం
- ఏళ్ల తరబడి ఒకే స్టేషన్‌లో తిష్ట
- బాధితుల నుంచి ముక్కుపిండి వసూళ్లు
- పోలీస్ బాస్ ఆశయానికి తూట్లు

జిల్లా పోలీస్‌బాస్ అవినీతికి తావు లేకుండా విధులు నిర్వహించాలని పదేపదే చెబుతున్నాడు. కానీ దానికి విరుద్ధంగా జిల్లాలో పని చేస్తున్న రైటర్లు ఆయన ఆశయానికే తూట్లుపొడుస్తున్నారు అనడంలో ఎలాంటి సందేహం లేదు. పోలీస్ స్టేషన్లకు సంబంధించి కార్య కలాపాలన్ని నమోదు చేసే బాధ్యత రైటర్లది. వీరందరూ హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్ స్థాయి ఉద్యో గులు. ఒక్క మాటలో చెప్పాలంటే స్టేషన్‌లో పనిచేసే ఉద్యోగుల్లో వీరే కీలకం. అంతటి బాధ్యత కలిగిన రైటర్లు ఇదే అదునుగా వసూల్ రాజాలుగా మారి పోలీస్ శాఖకు మచ్చ తీసుకొస్తున్నారు.



సూర్యాపేట ప్రతినిధి, మేజర్ న్యూస్

సూర్యాపేట పట్టణ, సూర్యాపేట రూరల్, కోదాడ , మునగాల, హుజూర్‌నగర్ ,మట్టంపల్లి నేరేడుచర్ల పట్టణ పోలీస్‌స్టేషన్‌లలో విధులు నిర్వర్తించే రైటర్లు అరాచకమైన వసూళ్లకు తెగబడ్డారు. ఈ పోలీస్‌స్టేషన్లలో పనిచేసే రైటర్లే కాదు.. జిల్లాలోని పలు పోలీస్‌స్టేషన్లలో విధులు నిర్వర్తిస్తున్న రైటర్లు ఫిర్యాదుదారులు, నింధితుల నుంచి డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లు ఆరోపణలు వెల్లివెత్తుతున్నాయి. అంతేకాదు.. స్టేషన్లకు వచ్చే వారినుంచి ముక్కుపిండి వసూళు చేయడమే కాకుండా రాత్రి సమయాల్లో కొంతమంది నాయకులతో కలిసి విందులకు హాజరవతూ పోలీస్‌శాఖ పరువును బజారుకీడిస్తున్నారు.

**కీలక విధులు..**పోలీస్‌స్టేషన్లలో రైటర్లది కీలకమైన పాత్ర అని చెప్పొచ్చు. స్టేషన్లకు సంబం ధించి కేసుల పంచనామాలు రాయడంతో పాటు సీడీ(కేసు డైరీ ), ఎన్‌ఓసీలు తదితర అంశాలన్ని ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారు. అంతేకాకుండా స్టేషన్‌లో సిబ్బందికి డ్యూటీలు, బందోబస్తు విధులు కూడా వీరే కేటాయిస్తుంటారు.

**ఒకేచోట పాతుకుపోయి..**జిల్లాలోని చాలా మంది రైటర్లు ఒకే స్టేషన్‌లో ఏళ్లుగా తిష్టవే శారు. ఇటీవల ఎస్పీ బాధ్యతలు తీసుకున్నాక రైటర్లు కొంతమందికి స్థాన చలనం కల్పించినప్పటికి కొందరు పట్టుకుపోయిన వారి అక్కడే ఉండిపోయా రు తద్వారా వారి అక్రమ సంపాదనకు అడ్డు లేకుండా పోయిందని తెలుస్తోంది. కొందరు రైటర్లు ఇతర స్టేషన్లకు బదిలీ అయినా అవసరం పేరిట ఎస్‌హెచ్‌వో ల పైరవీలతో అటాచ్‌మెంట్ల ద్వారా మళీ పాత స్టేషన్‌కు రావడం పరిపాటిగా మారింది. కొన్ని స్టేషన్లలో పదేళ్లకు పైగా కూడా పనిచేస్తున్న రైటర్లు ఉన్నా రంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ప్రధానంగా స్టేషన్ బెయిల్ విషయంలో వీరికి మంచి లాభం ఉంటుందని..దీనికి తోడు సెటిల్‌మెంట్లు, నెలనెలా వచ్చే వసూళ్లు సైతం రైటర్లే వసూలు చేసి తమ జేబు నింపుకున్నాక అధికారులకు వాటాలుగా ఇస్తారని చెబుతున్నారు. అలాగే ఇంకొందరు రైటర్లు తమకు అనువుగా ఉండే కానిస్టేబుళ్లను డబ్బా రైటర్లుగా పనిచేయిస్తూ వారి ద్వారా వసూళ్లకు పాల్పడుతున్నారనే ప్రచారం జరుగుతుంది. వసూళ్ల విషయంలో నింధితులు, ఫిర్యాదుదారులే కాక సొంత శాఖ సిబ్బందిని వదలరని తెలుస్తోంది. జిల్లాలోని స్టేషన్ల రైటర్ల దందాపై నూతనంగా జిల్లాకు వచ్చిన ఎస్పీ నరసింహ దృష్టిసారించాలని పోలీసు సిబ్బంది కోరుతున్నారు.

**అంతా వారే..**స్టేషన్ ఎస్‌హెచ్‌వోలకు రైటర్లే అంతా అయి వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. స్టేషన్లకు వచ్చే పిర్యాదుదారులు ఎన్‌ఓసీలు, ఏదైనా సర్టిఫికెట్లు తీసుకోవాలంటే వీరికి డబ్బు ముట్టజెప్పాల్సిందేనని తెలుస్తోంది. అలాగే, ప్రతి కేసు నమోదు విషయంలో అటు పిర్యాదుదారులు, ఇటు నింధితుల నుంచిడబ్బు వసూలు చేసి అధికారులకు వాటాలుగా ఇస్తున్నామని చెప్పడమే తప్ప వారికిచ్చేది దేవుడెరుగు కానీ.. వీరు జేబులు నింపుకోవడం అలవాటుగా మారిపోయిందని విమర్శలు వస్తున్నాయి. దీంతోనే రైటర్ల వ్యవహార శైలి తెలిసినా అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తారనే ప్రచారం జరుగుతుంది.

## ఫార్మసీ విద్యతో ఉద్యోగ ,ఉపాధి అవకాశాలు

### విజ్ఞాన్స్ యూనివర్సిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ వైవీ దాసేశ్వర రావు

### విజ్ఞాన్స్‌లో ప్రారంభమైన బీ-ఫార్మసీ ఫస్టియర్ తరగతులు

భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:






ఫార్మసీ విద్యతో విద్యార్థులకు అపారమైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని విజ్ఞాన్స్ యూనివర్సిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ వైవీ దాసేశ్వర రావు అన్నారు. బుధవారము భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని దేశ్‌ముఖి గ్రామంలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో బీ-ఫార్మసీ మొదటి సంవత్సరం విద్యార్థులకు తరగతులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి విద్యార్థులు, వారి తల్లిదండ్రులు హాజరయ్యారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ యూనివర్సిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ వైవీ దాసేశ్వర రావు మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా ఫార్మా రంగం ప్రాధాన్యత మరింత పెరిగిందని, ఫార్మసీ విద్య అభ్యసించిన వారికి అవకాశాలకు ఢోకా లేదని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఫార్మా రంగం విస్తరణ, కొత్త ప్రాజెక్టుల కారణంగా ఉపాధి మార్గాలు మరింత విస్తృతమవుతాయని చెప్పారు. ఫార్మసీ చదివిన విద్యార్థులు ఆస్పత్రుల్లో ఫార్మాసిస్టులుగా మరియు అనలిటికల్, పరిశోధన, అభివృద్ధి, మెడికల్ రేటింగ్స్, డేటా అనాలిసిస్ విభాగాలతోపాటు ప్రభుత్వ రంగంలో డ్రగ్ ఇన్‌స్పెక్టర్‌లు, మెడికల్ అండర్ రైటర్‌లుగా ఉద్యోగాలు సొంతం చేసుకోచ్చన్నారు. పీహెచ్‌డీతోపాటు పోస్ట్ డాక్టోరల్ కోర్సులు అభ్యసించి పరిశోధన దిశగా అడుగులు వేయొచ్చని, అధ్యాపక వృత్తిలోనూ స్థిరపడొచ్చని వివరించారు. చదువు విషయంలో తల్లిదండ్రులందరూ పిల్లలను బాగా ప్రోత్సహించినట్లైతే వారు ఆరోగ్యంగా, మానసికంగా, సర్వతోముఖంగా అభివృద్ధి చెందుతారని తెలియజేశారు. ఇప్పటివరకు విద్యార్థులు పరీక్షలు రాయడానికే మాత్రమే ప్రిపేర్ అయ్యింటారని, ఇప్పటినుంచి మాత్రం జీవితంలో నెగ్గడానికి ప్రిపేర్ అవ్వాలని పిలుపునిచ్చారు. వినూత్నంగా ఆలోచించాలని, బాగా చదివి.. కెరీర్‌లో ఉన్నతంగా రాణించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆయా విభాగాల డీన్లు, డైరెక్టర్లు, అధిపతులు, సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలలో అక్రమాలను తక్షణమే అరికట్టాలి



**చౌటుప్పల్, మేజర్ న్యూస్ :** ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యంను మిల్లర్లు అధికారులు కుమ్మక్కై ఏ గ్రేడ్ ఉన్న ధాన్యాన్ని బి గ్రేడ్ రాయడం సోచనియం అని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బూరుగు కృష్ణ రెడ్డి,చీరిక అలివేలు లు అన్నారు.బుధవారం పట్టణ కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రంను తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో పరిశీలించి, ఎదుర్కొంటున్న సమస్యలను రైతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రైతంగాన్ని ఎ గ్రేడ్ వరి ధాన్యంని ఎదవిధంగా రాసి రైతులను ఆదుకోవాలని కోరుతు స్థానిక ఆర్డీఓ వెల్మ శేఖర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు.కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి ఎండి పాష, రైతు సంఘం మండల అధ్యక్షుడు చీరిక సంజీవ రెడ్డి, పట్టణ కార్యదర్శి ఆకుల ధర్మయ్య, బొడ్డు అంజిరెడ్డి, రాగిరు కిష్టయ్య, శ్రీను, సత్తిరెడ్డి, నర్సింహా, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటి పచ్చదనం పెంపొందించాలి

చౌటుప్పల్, మేజర్ న్యూస్ : పర్యావరణ సంరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటలని వాటిని సంరక్షణ చేయాలని, పచ్చదనం పెంపు చేయడం కోసం అందరు కృషి చేయాలని అన్నా మెమోరియల్ పాఠశాల చైర్మన్ చిన్నపరెడ్డి తెలిపారు.పట్టణ కేంద్రం హనుమాన్ నగర్ అన్నా మెమోరియల్ పాఠశాలలో బుధవారం పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా విద్యార్థులచే గ్రీన్ డే వేడుకలు నిర్వహించారు. వేడుకలల్లో విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు, పాటలు పాడారు.వేడుకలల్లో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలి సునీత, రాణి అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# సీఐటీయూ నుండి ఏఐటీయూసీలో చేరిక




**హుజూర్ నగర్ రూరల్, మేజర్ న్యూస్:** మఠంపల్లి మండలం రఘునాథపాలెం గ్రామంలో పలువురు కార్మిక నాయకులు, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు సయ్యద్ రనుమియా సిఐటియు నుండి ఏఐటీయూసీలో బుధవారం చేరినారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు జడ శ్రీనివాస్ వారిని సాదరంగా ఆహ్వానించి ఏఐటియుసి కండువాలు కప్పడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల సమస్యల పైన నిరంతరం పోరాటం చేయాల్సిన బాధ్యత నాయకత్వం పైన ఉన్నదని స్థానిక సిమెంట్ పరిశ్రమల్లో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు ఇవ్వాలని వారి డిమాండ్ చేశారు గ్రామీణ హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డుని ఏర్పాటు చేయాలని,గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతన సౌకర్యం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఏఐటియుసి మండల అధ్యక్షులు సన్నగండ్ల చిన్న జాను నాయకత్వంలో గ్రామ పంచాయతీ కార్మికులు కందుకూరు నాగమణి, కందుకూరి వెంకటేశ్వర్లు సామేలు, కందుకూరి మోష, కాటేపల్లి యేసు బంగ కోటయ్య విశ్వ రాజుల రంగరాజు, గోపిశెట్టి చెంచయ్య, చిట్యాల కాసిం షేక్, బాజీ,చల్లా లింగయ్య ,రంగరాజులు ఏఐటీయూసీలో చేరినారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఉప్పతల నాగయ్య, పొందుగల జాన్,చనగండ్ల పెద్ద జాను, పొందుగల చందు, బూసినేటి సాంబశివ, పాల సత్యనారాయణ,సతీష్ పాల్గొన్నారు.

## ఎస్.టి.యు నూతన కమిటీ ఎన్నిక

### రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఓరుగంటి నాగేశ్వరరావు

### -కార్యదర్శిగా అత్తి వెంకటేశ్వర్లు ఎన్నిక





**హుజూర్ నగర్ రూరల్, మేజర్ న్యూస్:**ఎస్.టి.యు తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా చిలుకూరు మండలం కొండాపురం ప్రాథమిక పాఠశాలఉపాధ్యాయుడు ఓరుగంటి నాగేశ్వరరావు, ఎస్.టి.యురాష్ట్రకార్యదర్శిగా హుజూర్ నగర్ మండలం బూరుగడ్డ జిల్లా పరిషత్ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు అత్తి వెంకటేశ్వర్లునియమితులయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఓరుగంటి నాగేశ్వర రావు మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరారు.వీరి ఎన్నిక పట్ల జిల్లా ఎస్టీయూ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వెంకటేశ్వర్లు పాలూరిఅంజయ్య,కే.వి సత్య నారా యణ, ఆర్. శ్రీనివాస్,అంజన్ రెడ్డి, కర్నెవెంకటేశ్వర్లు,నరసింహారావు హర్షం వ్యక్తం చేశారు.

## డిసిసిబి చైర్మన్ ఆర్థిక సాయం



**మునుగోడు,మేజర్ న్యూస్:**మండలంలోని జమస్థాన్ పల్లి గ్రామానికి చెక్క లింగరాజు, లక్ష్మి దంపతులకు చెందిన గుడిసె ఇటీవల ప్రమాదవశాత్తు దగ్ధమై సర్వం కోల్పోయి రోడ్డున పడ్డారు.స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి చెక్క లింగరాజు, లక్ష్మి దంపతుల కుటుంబానికి 10వేలు రూపాయల ఆర్థిక సహాయాన్ని పంపించారు.అట్టి నగదును బాధితులకు స్థానికనాయకులు అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు పంతంగి పద్మ స్వామి, ముంత యాదగిరి, సీనియర్ జర్నలిస్ట్ జాజుల స్వామి గౌడ్, నాయకులు అందుగుల భాస్కర్, జాజుల శంకర్, అందుగుల శ్రీను, పగిళ్ల సైదులు, ముంత హేమంత్, జినుకుంట్ల ముత్యాలు, అందుగుల నరసింహ, పంతంగి వెంకన్న, జాజుల రవి, ముంత మీరన్ కుమార్, అందుగుల పరమేష్, జాజుల కార్తీక్ పాల్గొన్నారు.

## యాదాద్రీశునికి ఘనంగా నిత్యకళ్యాణం



**యాదగిరి కొండ, మేజర్ న్యూస్ః**యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి క్షేత్రంలో బుధవారం వేకువ జామున సుప్రభాతం చేపట్టిన పూజారు లు గర్భాలయంలోని మూలవర్లను మేల్కొల్పి నిత్యారాధనలకు శ్రీకారం చుట్టారు. బిందె తీర్థం బాలభోగం నివేదించారు. కవచమూర్తులకు సువర్ణ పుష్పాలతో అర్చన జరిపారు. వేదమంత్ర పటనాలతో అష్టోత్తరం, స్వర్ణ పుష్పారాధన పర్వాలు కొనసాగించారు. అష్టభుజ మండపంలో శ్రీ సుదర్శన నరసింహ హెూమం, శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం ఆలయ ఆచారంగా చేపట్టారు. గజవాహనంపై కళ్యాణమూర్తులను సాయంత్రం అలంకార జోడు సేవల ఊరేగింపు తతంగాలను నిర్వహించారు. దర్బార్ సేవొత్సవం చేపట్టారు. రాత్రి స్వయంభులకు ఆరాధన సహస్రనామార్చన జరిపారు.

## చిలుకూరు విద్యార్థికి క్విజ్ పోటీలో జోనల్ ప్రథమ స్థానం




**చిలుకూరు, మేజర్న్యూస్ః** చిలుకూరు ప్రాథమిక ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి చదువుతున్న బాలే బోయిన రవి జోనల్ స్థాయిలో ప్రథమ స్థానం సాధించినందుకు ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరుణాకర్ రెడ్డి ,ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం లోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ఆరవ తరగతి నుండి పదవ తరగతి విద్యార్థులకు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల అసోసియేషన్ , టీ షాట్ నెట్వర్క్ వారు సంయుక్తంగా విద్యార్థుల వార్షిక పోటీలు 2025 పేరుతో వారిలో ఉన్నటువంటి ప్రతిభను గుర్తించేందుకు వ్యాసరచన క్విజ్ వ్యక్తిత్వ పోటీలు నిర్వహిస్తున్నారన్నారు. దీనిలో భాగంగా జోనల్ స్థాయిలో జరిగిన పోటీలలో క్విజ్ విభాగంలో గత సంవత్సరం కూడా ఎన్ ఎం ఎం ఎస్ ఫలితాలలో కూడా రవి జిల్లా ఫస్ట్ క్లాస్ మార్కులు సాధించి జిల్లా కలెక్టర్ చే ప్రశంసలు కూడా అందుకున్నారని వారు తెలిపారు ఈ సందర్భంగా రవిని పాఠశాల సిబ్బంది గ్రామ విద్యావేత్తలు ఎపిపిసి వారు అభినందించారు.

## కలకొండ శివకృష్ణకి సన్మానం



**త్రిపురారం, మేజర్ న్యూస్:**ఈ -పంచాయతీ ఆపరేటర్స్ ఉమ్మడి నల్లగొండ జిల్లా ఉపాధ్యాక్షుడిగా ఎన్నికైన త్రిపురారం మండలం ఎంపీడీఓ కార్యాలయంలో పనిచేస్తున్న ఆపరేటర్ కలకొండ శివకృష్ణ ని దళిత సంఘాల ఆధ్వర్యంలో ఎంపీడీఓ కార్యాలయంలో ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ విజయ కుమారి,ఏం ఆర్ పి ఎస్ నల్లగొండ జిల్లా అధికార ప్రతినిధి మడుపు శ్రీనివాస్,ధర్మ సమాజ్ పార్టీ త్రిపురారం మండల జొన్నలగడ్డ నరేష్ అన్నారం గ్రామ మాజీ ఉప సర్పంచ్ చిత్రం నరేష్,భాషిపాక శేఖర్,మేకల మల్లేష్ ,పల్లె నాగరాజు,దోరెపల్లి రాములు,మీసాల శ్రీను,కేతపల్లి కళ్యాణ్, మేకల నాగరాజు,నగేష్, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి విద్యార్థినికి ఆర్థిక సహాయం



మునగాల, మేజర్ న్యూస్ : మునగాల మండలం కేంద్రంలో ని దళిత పేద కుటుంబానికి చెందిన లంజపల్లి నాగరాజు కల్పనల కుమార్తె సౌజన్య ఈ సంవత్సరం నీట్ పరీక్షలో ఎంబిబిఎస్ ప్రవేట్ కాలేజీలో సిద్దిపేటలోని సురభి మెడికల్ కాలేజీలో సీటు వచ్చింది. ఫీజు కట్టటానికి ఆర్థికంగా ఇబ్బంది అవుతున్న విషయం తెలుసుకున్న నడిగూడెం మండలం రత్నవరం గ్రామానికి చెందిన మోలుగురు రవి కిరణ్ మొలుగూరి వారు అమెరికాలో సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తూ వారు 15 మంది స్నేహితులతో కలిసి లక్ష రూపాయల ఆర్థిక సాయం నందిగామ రామారావు కరుణల బుధవారం చెక్కుని అందజేశారు.ఈ కార్యక్రమంలో ఇరుగు ఉదయ్ లంజపల్లె ముత్తయ్య ఎమ్మార్పీఎస్ నాయకులు లంజ పల్లి శ్రీను నాగేశ్వరరావు శివయ్య సుమంత్,గుణశేఖర్రాజు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు జడ్.పి.హెచ్.ఎస్ విద్యార్థులు




**సంస్థాన్ నారాయణపూర్. మేజర్ న్యూస్:** సంస్థాన్ నారాయణపురం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినిలు రాష్ట్రస్థాయి క్రీడాపోటీలకు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి తెలిపారు. డి. శిరీష, ఫుట్బాల్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కాగా నీల్ల అమ్ములు అథ్లెటిక్స్ విభాగంలో 100 మీటర్లు,00 మీటర్ల పరుగు పందెం పోటీలకు ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయి పోటీలు ఈనెల 14, 16 తేదీలలో జరగనున్నాయని అ న్నారు. ఫుట్బాల్ పోటీలు నల్గొండలో , అథ్లెటిక్స్ పోటీలు హైదరాబాదులో జరగనున్నాయని తెలిపారు. అనంతరం రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినులను ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి, వ్యాయామ ఉపాధ్యాయురాలు కే. కళావతి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కే. విజయ రాణి, కె. అనిల్ కుమార్, మోహన్ రావు, దుర్గాప్రసాద్, విజయలక్ష్మి, మాధురి, బిక్షం రెడ్డి, రజనీ దేవి, చంద్రశేఖర్ రెడ్డి, కృష్ణయ్య, అలివేలు, ఉమామహేశ్వరి, ముత్యాలు, రేఖా, పద్మ, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

## న్యాయ విజ్ఞాన సదస్సులు

**హుజూర్నగర్, మేజర్ న్యూస్ః** హుజూర్ నగర్పట్టణంలో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 13 సాయంత్రం స్థానిక ఎం డి ఆర్ హైస్కూల్ నందు, 14 సా యంత్రం ఎన్ ఎస్ పి క్యాంప్ హైస్కూల్ నందు న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వ హిస్తున్నట్లు మండల న్యాయ సేవ అధికార సంస్థ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ న్యాయవిజ్ఞాన సద స్సులలో ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి మారుతీ ప్రసాద్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఆయేషా సరీనాలతో వివిధ చట్టాలపై అవగాహన కలిగిస్తారని వారు తెలిపారు.

సూర్య
www.suryaa.com



# అన్నదాతలకు అండగా ఉంటా

**గరిడేపల్లి, మేజర్ న్యూస్:** అన్నదాతలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.బుధవారం ఆయన గరిడేపల్లి మండలం ,గడ్డిపల్లి గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి ధాన్యం తేమ శాతాన్ని పరిశీలించారు.స్వతంత్ర భారతదేశ చరిత్రలోనే ఒక్క సీజన్లో 150 లక్షల మెట్రిక్ టన్నుల పంట పండించిన రాష్ట్రము తెలంగాణ అని, ప్రభుత్వమే 80 లక్షలు మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 25 వేల కోట్ల రూపాయలతో సేకరించటం చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. ఎఫ్ సి ఐ నిబంధనల మేరకు తేమ శాతం 17 రాగానే ధాన్యం కొనుగోలు చేసి 48 నుంచి 72 గంటల్లో రైతుల అకౌంట్లో మద్దతు ధర తో కలిపి బోనస్ డబ్బులు చెల్లించడం జరుగుతున్నదని మంత్రి తెలిపారు. మొంథా తుఫాన్ వల్ల రాష్ట్రంలో అధిక వర్షాలు కురవవడంతో ధాన్యం తడిచిందని, తడిచిన ధాన్యాన్ని రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వమే మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నదని స్పష్టం చేసారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా తేమ కొలిచే మిషన్లు,ప్యాడి డ్రైయర్సు, ప్యాడి క్లీనర్స్,టార్పాలిన్లు లాంటి అన్ని మౌలిక వసతులు కల్పించటం



జరిగిందని ,రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో దాన్యం విక్రయించి మద్దతు ధరతో పాటు,500 రూపాయల బోనస్ పొందాలని కోరారు. జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్,ఎస్పీ కే. నరసింహ,ఆర్డీవో శ్రీనివాసులు, డి.ఎస్.ఓ మోహన్ బాబు, డిఎం రాము,తహసిల్దార్ బండ కవిత, ఇతర అధికారులు,స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు ఉన్నారు.

## బేటీ బచావో బేటి పడావో కార్యక్రమం



**త్రిపురారం, మేజర్ న్యూస్:** త్రిపురారం మండల పరిధిలోని కాపువారిగూడెం ,లచ్చతండా అంగన్వాడి సెంటర్స్ లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా సూపర్వైజర్ మల్లేశ్వరి మాట్లాడుతూ ఆడపిల్లల అమ్మకాలు, శిశు అక్రమ దత్తత వల్ల కలిగే నష్టాలు, ఈ పనులకు పాల్పడిన వారికి చట్టపరంగా శిక్షలు పడతాయన్నారు. బాల్యవివాహాలు చేయడంవల్ల కలిగే నష్టాలతోపాటు చట్టపరమైన సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని, ప్రతి ఒక్కరూ ఈ విషయాల మీద అవగాహన కలిగి ఉండాలని, ఎక్కడైనా బాల్యవివాహాలు అక్రమ దత్తతలు,శిశు అమ్మకాలు జరిగినట్లయితే చైల్డ్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 1098 కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. .

## ఉజ్జిని భారతమ్మ మృతికి నివాళులు



**చింతపల్లి మేజర్ న్యూస్:** చింతపల్లి మండలం గడియగౌరారం గ్రామానికి చెందిన ఉజ్జిని. భారతమ్మ మృతి బాధాకరం అని ,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ .రవీంద్ర కుమార్ అన్నారు.బుధవారం గడియగౌరారం గ్రామంలో భారతమ్మ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె కుటుంబ సభ్యులకు పరామర్శించారు.ఆయన వెంట ఉజ్జిని. రఘు రావు,ఉజ్జిని. నరేందర్ రావు, ఖలీద్, గిరి తదితరులు ఉన్నారు.

## పేదింటి కుటుంబాలకు పెళ్లి కానుక అందజేత



**సంస్థాన్ నారాయణపురం. మేజర్ న్యూస్ :** సంస్థాన్ నారాయణపురం మండలంలో ఇద్దరు పేద కుటుంబాలను జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ డైరెక్టర్ పానుగోతు బాలునాయక్ అండగా నిలిచారు. గురువారం మండల పరిధిలోని వెంకంబావి తండా గ్రామానికి చెందిన రమవత్ అనిత, వెంకటేష్ దంపతుల కుమార్తె, కరంటోతు రాజీ, రాజు దంపతుల కుమార్తె వివాహాలకు ఆయన ఒక్కో కుటుంబానికి 1క్వింటాల్ బియ్యాన్ని పెళ్లి కానుకగా అందజేశారు. పేద కుటుంబాల వివాహ ఖర్చుల భారాన్ని తగ్గించడమే తమ లక్ష్యమని బాలు నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్టి సెల్ మండల అధ్యక్షులు కరంటోత్ రమేష్ నాయక్,పానుగోత్ క్రిష్ణ, శంకర్, రామావత్ లాస్సింగ్, దేవుజా, రమేష్,రఘు తో పాటు పలువురు నాయకులు, పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ ఎల్వోసి అందజేత



**మర్రిగూడ, మేజర్ న్యూస్:** యరగండ్లపల్లి గ్రామానికి చెందిన రెవెల్లి శ్రీను కొంతకాలంగా న్యూరాలజీ సమస్యతో బాధపడుతున్నారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్ ద్వారా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రెండు లక్షల 50 వేల ఎల్ఓసిని మంజూరు చేయించి బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ కాకులవరం అశోక్ రెడ్డి, కుక్కడపు పెద్దరాములు గౌడ్, మాల్ మార్కెట్ డైరెక్టర్ జమ్ముల వెంకటేష్ గౌడ్, ఇబ్రహీం, కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ నాయకులు పులిమామిడి నర్సింహారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు కురంపల్లి జంగయ్య, సీనియర్ నాయకులు కరణ్ కుమార్ రెడ్డి, అంజయ్య, ముత్యాలు, మాజీ ఉపసర్పంచ్ యాద య్య, జంగయ్య, యాదయ్య, రమేష్, లింగం, ఏడుదొడ్ల కృష్ణారెడ్డి, మణి, శ్రీను, అంజయ్య, నర్సింహ, వెంకటేష్, యాదయ్య పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**బీబీనగర్,మేజర్,న్యూస్:**కొండమడుగు గ్రామానికి చెందిన కూతాడి ప్రసాద ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించినారు.బుధవారం బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి మృతుని కుటుంబాన్ని పరామర్శించి 5000 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేసి కుటుంబానికి అన్ని విధాలా ఆదుకుంటామని తెలియజేశారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కనకబోయిన రాజమల్లేష్,మాజీ ఉపసర్పంచ్ కడెం సాయిలు, మాజీ వార్డు సభ్యులు చిన్నగల్ల అశోక్, బిఆర్ఎస్ నాయకులు చిన్నగల్ల శంకర్, పెంటబోయిన వెంకటేష్, కూతాడి యాదగిరి పాల్గొన్నారు .

## ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన సదస్సు



**మునుగోడు,మేజర్ న్యూస్:** మండలంలోని కొరటికల్ రైతు వేదికలో బుదవారం ఆయిల్ ఫామ్ సాగుపై కొరటికల్ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి వెంకటేష్ , పతంజలి ప్లాంటేషన్ ఆఫీసర్ భాను చందర్ లు రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ సాగుకు ప్రభుత్వం తరుపున సబ్సిడీ వస్తుందన్నారు. ఆయిల్ ఫామ్ సాగుకు డ్రిప్ పరికరాలు ఎస్సీ, ఎస్టీ రైతులకు 100%, బీసీ రైతులకు 90%, మరియు ఓసీ రైతులకు 80% రాయితీ వస్తుందన్నారు.రైతులు ఆయిల్ ఫామ్ పంట వేసిన తర్వాత అంతర పంటల సాగు , ఎరువుల నిమిత్తం ఎకరాకు 4,200/- రూపాయలను 4 సంవత్సరాల పాటు ఇస్తుందన్నారు. ఆయిల్ పామ్ సాగు ఒక్కసారి నాటితే పంట దిగుబడి 4 వ సంవత్సరం నుండి మొదలై 30 సంవత్సరాల పాటు ప్రతి నెల ఆదాయం వచ్చే ఏకైక పంట ఆయిల్ పామ్ అని అన్నారు.ప్రభుత్వ ఆధ్వర్యంలో బై బ్యాక్ అగ్రిమెంట్ కూడా ఉంటుందని తెలిపారు. ఆసక్తి ఉన్న రైతులు ముందుకు వచ్చి ఆయిల్ పామ్ పంటను వేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ డైరెక్టర్ కుతాటి లక్ష్మయ్య, మానిటరింగ్ అధికారి టీ.రేణుక , పిఏసిఎస్ సిఈఓ పాలకూరి సుఖేందర్ , పతంజలి ఫీల్డ్ అసిస్టెంట్ స్వామి మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## వాహనదారులు రోడ్డు భద్రతా




## నియమాలను పాటించాలి

**హుజూర్ నగర్ రూరల్, మేజర్ న్యూస్:** వాహనదారులు రోడ్డు భద్రతా నియమ నిబంధనలు పాటించాలని ఎస్సై బండి మోహన్ బాబు కోరారు. బుధవారం మండల పరిధిలోని గోపాలపురం గ్రామంలో కోదాడ జడ్చర్ల జాతీయ రహదారిపై బూరుగడ్డ వెళ్లే రహదారి క్రాసింగ్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన భారీకెడ్లను ఆయన ప్రారంభించి మాట్లాడారు.భారీకెడ్లను ఏర్పాటు చేయడం వలన వాహనాల వేగం తగ్గి వెళ్లడంతో పా దాచారులకు ఇబ్బందులు తొలుగుతాయని, ప్రమాదాలను నివారించవచ్చన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెంట్ ధరించాలన్నారు. కార్యక్రమంలో ఎస్సై వెంట ఏ ఎస్

## అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం

**నడిగూడెం మేజర్ న్యూస్ :** అన్ని దానాల కంటే అన్నదానం గొప్పదని బీజేపీ రాష్ట్ర నాయకురాలు బండారు కవిత రెడ్డి అన్నారు.బుధవారం నడిగూడెం మండలంలోని రామాపురం,సిరిపురం, రామచంద్రాపురం గ్రామాలకు చెందిన అయ్యప్ప మాల ధరించిన స్వాములకు బిజెపి నాయకురాలు కవిత రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, గురుస్వాములు, మాలదారణ భక్తులు,తదితరులు పాల్గొన్నారు.



# అంతరాష్ట్ర బైక్ దొంగల అరెస్టు

### ఓ దొంగ పై 150కి పైగా కేసులు నమోదు

### సుమారు రూ. 20 లక్షల విలువైన 26 బైకులు స్వాధీనం

**సూర్యాపేట ప్రతినిధి, మేజర్ న్యూస్**



జల్సాలకు అలవాటు పడి ఖరీదైన బైకులను లక్ష్యంగా చేసుకుని దొంగతనాలు చేస్తున్న ఇద్దరు దొంగలను సూర్యాపేట పట్టణ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు పంపారు. బుధవారం సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాల యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ కె నర్సింహ కేసు వివరాలను వెల్లడించారు.నిందితులు చిలుకూరు మండలంలోని కట్ట కొమ్ముగూడెం గ్రామానికి చెందిన వేమూరి కృష్ణ , హెచ్‌డిఎఫ్ సి బ్యాంక్ లో సెక్యూరిటిగార్డ్ గా పనిచేసే నకిరేకల్ మండలం ఆర్లగడ్డగూడెం గ్రామానికి చెందిన రేఖల శివకుమార్ లు ను అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపారు ఖమ్మం ఎక్స్‌రోడ్డు వద్ద బుధవారం తెల్లవారుజామున సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ వెంక టయ్య, ఎస్ఐ సురేష్ తన సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేస్తుండగా ద్విచక్ర వాహనంపై ఒక వ్యక్తి అనుమానాస్పదంగా వెళ్తుండగా నిలిపి తనిఖీ చేశారు.ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ నెట్వర్క్ సిస్టం ద్వారా నిందితుడి వేలిముద్రలు తనిఖీ చేయగా వేమూరి కృష్ణ పై సుమారు 150 బైక్ దొంగతనాల కేసులు ఉన్నట్లు గుర్తించారు. దొంగను అదుపులోకి తీసుకొని విచారించగా సూర్యాపేట పట్టణ, ఖమ్మం, మిర్యాలగూడ, నల్గొండ , హైదరాబాద్ తో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర0లోని పలుప్రాంతాలలో ఖరీదైన బైక్ ల లక్ష్యంగా చేసుకుని దొంగతనాలు చేశాడు . నిందితుడు మొత్తం 26 మోటారుసైకిల్ లను దొంగిలించినట్లు ఒప్పుకున్నాడు. 06 మోటారు సైకిల్ లను మరో నిందితుడు శివకుమార్ తో కలిసి దొంగిలించి నట్లు తెలిపాడు. దొంగిలించిన మొత్తము 26 మోటారుసైకిల్‌లలో ఒక మోటారు సైకిల్ కృష్ణ తన వద్ద ఉంచుకొని, మిగిలిన 25 మోటారుసైకిల్ లను రేఖల శివకుమార్ వద్ద ఉంచాడు బ్యాంక్ రికవరీ ఏజెంట్‌గా పనిచేస్తున్నట్లుగా నమ్మించి హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ లో సెక్యూరిటి గార్డ్ పనిచేస్తూ, చుట్టుప్రక్కల వారికి బ్యాంక్ వాహనాల రికవరి ఏజెంట్ గా పనిచేస్తున్నానని చెప్పుకుంటూ, వారిని మభ్యపెడుతూ, 04 మోటారు సైకిల్ లను అతనికి తెలిసిన నకిరేకల్ మండలములో వారికి అమ్మినాడు, మిగిలిన 21 మోటారు సైకిల్ లను ఎవరికైనా అమ్ముదామని అతని ఇంటివద్దనే ఉంచుకున్నట్లు ఒప్పుకున్నాడు. నిందితుల వద్ద నుంచి దొంగలించిన మొత్తం మోటారుసైకిల్ లను స్వాధీనపరచుకొని రిమాండ్ కు తరలించారు. వేమూరి కృష్ణ భార్యాపిల్లలను వదిలేసి జలసాలకు అలవాటు పడ్డాడు. పట్టణాల్లో రద్దీ ప్రాంతాల్లో ప్రజలు పార్కింగ్ చేసిన ఖరీదైన ద్విచక్ర వాహనాలను రెక్కీచేసి దొంగలించి రేఖలశివకుమార్ ద్వారా ఇతరులకు అమ్మి లాభం గడించేవాడు. తాను అనేకసార్లు దొంగతనం కేసుల్లో జైలు శిక్ష అనుభవించిరిలీజ్‌పై వచ్చిమళ్ళీ దొంగతనాలు చేసేవాడు.నిందితుల నుండి సూర్యాపేట టూ టౌన్ లో 06, మిర్యాలగూడ వన్ టౌన్ లో 09, మిర్యాలగూడ టూ టౌన్ లో 05, ఖమ్మం వన్ టౌన్ లో 02, ఖమ్మం టూ టౌన్ లో 04 చొప్పున దొంగలించిన మోటార్ సైకిళ్లు స్వాధీనం చేసుకున్నారు.ఈ సమావేశం లో డి.ఎస్.పి. ప్రసన్నకుమార్, ఇన్స్పెక్టర్ వెంకటయ్య, ఎస్సై సురేష్, ఏ ఎస్ ఐ నరేందర్ రెడ్డి భద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల వలయంలో పీఏ పల్లి మండల కేంద్రం



**మేజర్ న్యూస్, పీఏ పల్లి:**పెద్ద అడిశర్లపల్లి పేరుకు మాత్రమే మండల కేంద్రం అయినప్పటికీ మండల కేంద్రంలో పలు సమస్యలు ఉన్న ప్రజాప్రతినిధులు గాని అధికారులు కానీ పట్టీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు మండల కేంద్రానికి నలుమూలల నుండి వివిధ గ్రామాల నుండి మండల కేంద్రానికి వివిధ పనులపై వచ్చేటువంటి ప్రజలకు వాహనదారులకు రోడ్లన్నీ కంకర తో గుంతలతో దర్శనమిస్తున్నాయి దీంతో వాహనదారులు పాదచారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు గాంధీ సెంటర్ నుండి వయ పార్కు తహసిల్దార్ కార్యాలయం వెలుగు కార్యాలయం ముందు నుండి వెళ్లే దారి పూర్తిగా గుంతలమైన అయినప్పటికీ పట్టించుకునేవారు కరువయ్యారని విమర్శలున్నాయి అంగడిపేట గ్రామం నుండి పీఏ పల్లికి ఉన్న రోడ్డు పూర్తిగా కొన్ని సంవత్సరాల నుండి శిథిలావస్థకు చేరుకున్నప్పటికీ పట్టించుకునే వారు లేకపోవడంతో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి గ్రామ మొత్తం పునరావసం కావడం వలన వీధుల్లో ఉన్న రోడ్లు తప్ప మిగతా రోడ్లన్నీ గుంతలమయం. కమ్యూనిటీ హాల్ పై సిమెంట్ ఫ్లోరిన్ చేయకపోవడంతో భవనం స్లాబ్ మొత్తం ఇమ్ము ఏర్పడి కొన్నిచోట్ల పూర్వ మట్టిమిద్దెల్లా చిన్నపాటి వర్షాల సైతం కురుస్తుంది కస్తూర్బా గాంధీ పాఠశాల పక్కన ఉన్న అంగన్వాడి పాఠశాల భవనం శిథిలావస్థకు చేరుకోగా అద్దె భవనంలో పాఠశాల నడుపుతున్నారు.మహిళా సమైక్య భవనం నిరుపయోగంతో భవనం శిథిలావస్థకు చేరుకునే ప్రమాదం ఉంది పాత గ్రామంలో గల గ్రామపంచాయతీ భవనం పూరి_గా శిథిలావస్థకు చేరుకుంది మార్కెట్ యార్డులో పెద్ద ఎత్తున ఉన్న భవనంకు ఉన్న పైకప్పు రేకులు కొంత మేరకు చోరికి గురైనాయి పశువుల ఆసుపత్రి మొత్తం శిథిలావసర చేరుకోగా సిబ్బంది వారి వారి విధులను ఆందోళన మధ్యన కొనసాగిస్తున్నారు గ్రామం నడి సెంటర్ లో ఉన్న పార్కు కొన్ని సంవత్సరాల నుండి శిథిలావస్థకు చేరుకొని నిరుపయోగంగా ఉండగా ఆరు నెలల క్రితం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పాలువ వెంకటరెడ్డి కొంతమేర ఉపయోగంలోకి తెచ్చారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు గ్రామంలో ఎన్ని సమస్యలున్న సమస్యల పరిష్కారానికి ఎవరు ఎలాంటి ప్రయత్నాలు చేయడం లేదని గ్రామస్తులు తీవ్రంగా విమర్శిస్తున్నారు ఇకనైనా గ్రామంలో ఉన్న వివిధ పార్టీల నాయకులు ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు పార్టీలకతీతంగా గ్రామాన్ని అభివృద్ధి చేయాలన్నారు.

# షరతులు లేకుండా పత్తి కొనుగోలు చేయాలి



**నడిగూడెం మేజర్ న్యూస్ :** తుఫాను వలన నష్టపోయిన వరి,పంట రైతులకి పత్తి పంట రైతులకి 40 వేల రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు కోరారు.బుధవారం నడిగూడెం లో సిపిఎం కార్యాలయంలో రైతు సంఘం సీనియర్ నాయకులు ఏనుగుల వీరాంజనేయులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడుతూ సిసిఐ నిబంధనలు సడలించి పత్తి కొనుగోలు చేయాలన్నారు.కిసాన్ కపాస్ రిజిస్ట్రేషన్ లో అనేక టెక్నికల్ సమస్యలు తలెత్తి రైతులు అగచాట్లు పడుతున్నారని,కిసాన్ కఫాస్ యాప్ రిజిస్ట్రేషన్ ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు ఈ సమావేశంలో మాజీ వైస్ ఎంపీపీ కోరట్ల శ్రీనివాస్,మాజీ సర్పంచ్ బెల్లంకొండ హనుమయ్య, సింగిల్ విండో డైరెక్టర్, బీరవెల్లి సుధాకర్ రెడ్డి, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కాసాని కిషోర్ సిఐటియు మండల కన్వీనర్ మల్లెల వెంకన్న,నాయకులు షేక్ లతి ఫ్ బాబు,షేక్ సైదా షేక్హుస్సేన్,పిచ్చయ్య,వీరయ్య,బొడ్డు వెంకటనారాయణ, వీరబోయిన సైదులు, కెసగాని భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యక్షులుగా నల్లబెట్టి పురుషోత్తం

**గుర్రంపోడ్, మేజర్ న్యూస్:**




గుర్రంపోడ్ మండలం చేపూరు గ్రామానికి చెందిన నల్లబెట్టి పురుషోత్తం అఖిల భారత యాదవ సంఘం నల్లగొండ జిల్లా ఉపదక్షులుగా నియమితులయ్యారు ఆయనకు జిల్లా అధ్యక్షులు ముచ్చర్ల ఏడుకొండలు నియామక పత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా ఆయనకు నల్లగొండ జిల్లా యాదవ మహాసభ నాయకులు అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లగొండ జిల్లా ఉపాదక్షులుగా నియమించిన ముచ్చర్ల ఏడుకొండలు కు ధన్యవాదాలు తెలిపారు.

## బాబా నాయక్‌కు ద ప్రైడ్ ఆఫ్ ఇండియా అవార్డు

**గరిడేపల్లి, మేజర్ న్యూస్:**



శ్రీ ప్రగతి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ద ప్రైడ్ ఆఫ్ ఇండియా అవార్డు -2025 గరిడేపల్లి మండలం గారకుంట తండా గ్రామానికి చెందిన బాబానాయక్ హహర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ చేతులమీదుగా అందుకున్నారు. బాబానాయక్ కు అవార్డు అందుకోవడం పట్ల కుటుంబ సభ్యులు మోతిలాల్ నాయక్,హేమ్లా నాయక్, సుమన్ నాయక్, రాజు నాయక్, సామ్రాట్ అశోక చక్రవర్తి నాయక్, జితేందర్ నాయక్, నిఖిల్ నాయక్, నాగరాజు నాయక్, సాయి, సాయి చరణ్, చరణ్ రాజ్, లక్పతి, నాగేశ్వరరావు, భంగి,రాంలాల్,హర్షావర్ధన్ శుభాకాంక్షలు తెలి యజేశారు. బాబా నాయక్ మాట్లాడుతూ పోలీస్ కానిస్టేబుల్ అయి ఉండి తనకున్న సమయంలో తను 2017 నుండి ఇప్పటి వరకూ 29సార్లు రక్తదానం చేశానన్నారు.1000మందితో రక్త దానం చేయించానన్నారు.

## పేదింటి ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మీ పథకం ఓ వరం



**చౌటుప్పల్, మేజర్ న్యూస్ :** పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మీ పథకం ఒక వరమని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో నలుగురు లబ్ధిదారులకు ఆయన చెక్కులను పంపిణి చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ మీరాబాయి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేన రెడ్డి, మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోయ దేవేందర్, సుర్వి నర్సింహా,సీతారామచంద్రస్వామి దేవాలయ చైర్మన్ బొబ్బిళ్ల మురళి, మాజీ వార్డు కౌన్సిలర్లు సందగళ్ల విజయ-సతీష్,పెద్దగోని రమేష్ గౌడ్, బండమీది వెంకటేష్,జాల మల్లేష్, మలిగే మల్లేష్ పాల్గొన్నారు.